# పెట్రోల్ ఉత్పత్తులు

**1. వీటిలో దేన్ని మండిస్తే ఎక్కువ శక్తి విడుదలవుతుంది?**

ఎ) ఎల్‌పీజీ బి) పెట్రోల్

సి) హైడ్రోజన్ డి) వంట చెరకు

**2. ఏ ఇంధనం తక్కువ కాలుష్యం వెద జల్లుతుంది?**

ఎ) ఎల్‌పీజీ బి) పెట్రోల్

సి) హైడ్రోజన్ డి) వంట చెరకు

**3. పెట్రోల్ ప్రధానంగా వేటి మిశ్రమం?**

ఎ) ఆల్కేన్‌లు అనే హైడ్రోకార్బన్‌లు

బి) ఆల్కీన్‌లు అనే హైడ్రోకార్బన్‌లు

సి) ఆల్కైన్‌లు అనే హైడ్రోకార్బన్‌లు

డి) అరోమాటిక్ సమ్మేళనాలు

**4. చమురు బావుల నుంచి మొదటగా వచ్చేది?**

ఎ) సహజవాయు మిశ్రమం

బి) పెట్రోల్

సి) పెట్రోలియం ఈథర్

డి) కిరోసిన్

**5. కిందివాటిలో సరైంది?**

ఎ) చమురు మీద నీరు తేలుతుంది

బి) నీటిపై చమురు తేలుతుంది

సి) రెండూ కలిసి ఉంటాయి

డి) ఎలాగైనా ఉండొచ్చు

**6. కిందివాటిలో సహజ ఇంధనం?**

ఎ) పెట్రోల్ బి) డీజిల్

సి) నేలబొగ్గు డి) బొగ్గు

**7. ముడి చమురును పగులగొట్టి విఘటనం చెందించినప్పుడు ఉత్పత్తి అయ్యే వాయువు?**

ఎ)సీఎన్‌జీ బి) ఎల్‌పీజీ

సి) కార్బన్‌డైఆక్సైడ్

డి) నైట్రోజన్‌ఆక్సైడ్

**8. ఆల్కేన్‌ల పరమాణుభారాల ఆరోహణ క్రమం?**

ఎ) మిథేన్, ఈథేన్, ప్రొపేన్, బ్యూటేన్

బి) బ్యూటేన్, ప్రొపేన్, ఈథేన్, మిథేన్

సి) మిథేన్, బ్యూటేన్, ప్రొపేన్, ఈథేన్

డి) మిథేన్, ప్రొపేన్, బ్యూటేన్, ఈథేన్

**9. ఎల్‌పీజీలో ముఖ్య అనుఘటకాలు?**

ఎ) ప్రొపేన్, బ్యూటేన్

బి) ఆక్సిజన్, నైట్రోజన్

సి) ఆక్సిజన్, హైడ్రోజన్

డి) మీథేన్, ఎసిటలీన్

**10. కిందివాటిలో సరైన వ్యాఖ్యలు?**

ఎ) ప్రత్యేకంగా రూపొందించిన వెజల్స్‌లో నిల్వ చేయడానికి, రవాణాకు అనువుగా లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్.ఎన్.జి.)ను అత్యంత శీతల ఉష్ణోగ్రతల్లో, అధిక పీడనంలో ద్రవీకరిస్తారు.

బి) భారతదేశంలో మొదటి ఎల్.ఎన్.జి. టెర్మినల్‌ను హసన్‌లో నిర్మించారు.

సి) ఎల్‌పీజీ నుంచి నేచురల్ గ్యాస్ లిక్విడ్స్ ను వేరు చేస్తారు. వీటిలో ఈథేన్, ప్రొపేన్, బ్యూటేన్, సహజ గాసోలిన్‌లు ఉంటాయి.

ఎ) ఎ మాత్రమే బి) ఎ, సి

సి) బి, సి డి) ఎ, బి, సి

**11. గోబర్ గ్యాస్‌లో ముఖ్య అనుఘటకం?**

ఎ) మీథేన్ బి) ప్రొపేన్

సి) బ్యూటేన్ డి) హైడ్రోజన్

**12. వంటగ్యాస్‌లో తొంభైశాతం కంటే ఎక్కువ ఉండేది?**

ఎ) హైడ్రోజన్

బి) సల్ఫర్‌డైఆక్సైడ్

సి) హీలియం డి) మీథేన్

**13. జీవాధారిత గ్యాస్ (బయోగ్యాస్)లోని ప్రధానాంశం? (గ్రూప్-1,1987)**

ఎ) మీథేన్ బి) ఈథేన్

సి) బ్యూటేన్ డి) ఎసిటలీన్

**14. ఎల్‌పీజీ లీకేజీని గుర్తించడానికి వాడే పదార్థాలు?**

ఎ) థయోఫీన్

బి) అమైల్ మెర్కాప్టాన్

సి) ఇథేన్ థయోల్

డి) పైవన్నీ

15. ఎల్‌పీజీ లీకేజీని గుర్తించే పదార్థంలో వాసనకు కారణమైన మూలకం?

ఎ) ఫాస్ఫరస్ బి) సల్ఫర్

సి) క్లోరిన్ డి) బ్రోమిన్

16. ఆటోగ్యాస్ అని దేనికి పేరు?

ఎ) ఎల్‌పీజీ బి) సీఎన్‌జీ

సి) ఎల్‌ఎన్‌జీ డి) హైడ్రోజన్

17. పెట్రోల్ నాణ్యతను కొలిచే ప్రమాణం?

ఎ) ఆక్టేన్ సంఖ్య బి) సీటేన్ సంఖ్య

సి) అవగాడ్రో సంఖ్య

డి) ఏదో ఒక సంఖ్య

18. సహజవాయువులో ముఖ్య అనుఘటకం?

ఎ) మీథేన్ బి) ప్రొపేన్

సి) బ్యుటేన్ డి) ఎసిటలీన్

19. క్రూడాయిల్ శుద్ధిలో మొదట వచ్చేది?

ఎ) పెట్రోల్ బి) పెట్రోలియం ఈథర్

సి) కిరోసిన్ డి) తారు

20. పెట్రోలియం శుద్ధిలో చివరకు మిగిలే నల్లని పదార్థం?

ఎ) తారు బి) మసి

సి) బంకమన్ను

డి) ఇంజిన్ ఆయిల్

21. డ్రైక్లీనింగ్‌లో వాడే ద్రవాలు?

ఎ) పెట్రోలియం ఈథర్

బి) కార్బన్ టెట్రా క్లోరైడ్

సి) బెంజీన్ డి) పైవన్నీ

22. ఏ పదార్థానికి పెట్రోల్ కలిపితే గ్యాసోహాల్ అంటారు?

ఎ) ఇథనాల్ బి) మిథనాల్

సి) ఎసిటలీన్ డి) కిరోసిన్

23. పరిశ్రమల్లో ఏ ఇంధనాలకు ప్రాధాన్యం ఇస్తారు?

ఎ) వాయు బి) ద్రవ

సి) ఘన

డి) ఘన, ద్రవ మిశ్రమం

**24. మంచి ఇంధనానికి ఉండాల్సిన లక్షణాలు?**

ఎ) తేలికగా నిల్వ చేసేలా ఉండటం

బి) తక్కువ ఉష్ణోగ్రత వద్ద మండగలగటం

సి) అధిక కెలోరీఫిక్ విలువ కల్గి ఉండటం

డి) పైవన్నీ

**25. గ్యాసోలిన్ అని దేనికి పేరు?**

ఎ) కిరోసిన్ బి) పెట్రోల్

సి) ఎల్‌పీజీ డి) సీఎన్‌జీ

**26. వాయు రూపంలోని ఇంధనం?**

ఎ) వాటర్ గ్యాస్ బి) పెట్రోల్

సి) కిరోసిన్ డి) ఏదీ కాదు

**27. వాటర్ గ్యాస్ వేటి మిశ్రమం?**

ఎ) కార్బన్ డై ఆక్సైడ్ + హైడ్రోజన్

బి) కార్బన్ మోనాక్సైడ్ + హైడ్రోజన్

సి) హైడ్రోజన్ + ఆక్సిజన్

డి) కార్బన్ మోనాక్సైడ్ + నైట్రోజన్

**28. వాటర్ గ్యాస్‌కు మరో పేరు?**

ఎ) రెడ్ గ్యాస్

బి) ఆరెంజ్ గ్యాస్

సి) బ్లూ గ్యాస్ డి) ఎల్లో గ్యాస్

**29. ఎరువుల కర్మాగారాల్లో వాడే ఇంధనం?**

ఎ) పెట్రోల్ బి) ఎల్‌పీజీ

సి) సహజ వాయువు

డి) వంట చెరకు

**30. కృత్రిమ పెట్రోల్ తయారీలో ఉపయోగించే పద్ధతి?**

ఎ) వాకర్

బి) బేయర్

సి) ఫిషర్–ట్రాప్ష్

డి) ఏదీ కాదు

**31. ఢిల్లీలో ప్రజా రవాణా వాహనాలకు ఉపయో గించే ఇంధనం?**

ఎ) సీఎన్‌జీ బి) ఎల్‌పీజీ

సి) బయోగ్యాస్ డి) గోబర్ గ్యాస్

**32. తాజ్‌మహల్ పసుపు రంగులోకి మారడానికి కారణం?**

ఎ) యమునా నది

బి) గాలిలోని దుమ్ము, ధూళి

సి) మధురా రిఫైనరీ నుంచి విడుదలయ్యే సల్ఫర్ డై ఆక్సైడ్

డి) పసుపు నీటితో కడగటం

**33. కిందివాటిలో రాకెట్లలో ఉపయోగించే ద్రవ రూపంలోని ప్రొపెల్లెంట్‌లు?**

ఎ) ద్రవ హైడ్రోజన్

బి) హైడ్రోజన్

సి) నైట్రికామ్లం డి) పైవన్నీ

**34. కిందివాటిలో ఏ రూపంలోని ప్రొపెల్లెంట్‌లు ఎక్కువ ప్రభావ శీలత కలిగి ఉంటాయి?**

ఎ) ఘన బి) ద్రవ

సి) వాయు డి) సంకర

**35. జతపరచండి. (సివిల్స్-2004)**

జాబితా-I (ఇంధన వాయువులు)

A. సీఎన్‌జీ

B. కోల్ గ్యాస్

C. ఎల్‌పీజీ

D. వాటర్ గ్యాస్

జాబితా-II (ప్రధాన వాయువులు)

1. కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
2. బ్యుటేన్, ప్రొపేన్
3. మిథేన్, ఈథేన్
4. హైడ్రోజన్, మిథేన్, కార్బన్ మోనాక్సైడ్

| | A | B | C | D |
|---|---|---|---|---|
| ఎ) | 2 | 1 | 3 | 4 |
| బి) | 3 | 4 | 2 | 1 |
| సి) | 2 | 4 | 3 | 1 |
| డి) | 3 | 1 | 2 | 4 |

**36. వాతావరణం ఎక్కువగా కాలుష్యమయ్యే విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ?**

ఎ) గాలి బి) హైడెల్

సి) కోల్ డి) సోలార్

**37. కిందివాటిలో తెల్లబొగ్గు అని దేనికి పేరు?**

ఎ) పవన విద్యుత్ బి) జల విద్యుచ్ఛక్తి

సి) థర్మల్ విద్యుచ్ఛక్తి డి) అణు విద్యుత్

**38. కార్బన్ శాతం అధికంగా ఉంటే బొగ్గు రకం?**

ఎ) ఆంథ్రసైట్

బి) బిట్యుమినస్

సి) లిగ్నైట్ డి) పీట్

**39. బొగ్గు పొయ్యిని తలుపులు మూసిన గదిలో మండించడం వల్ల వచ్చేది?**

ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) కార్బన్ డై ఆక్సైడ్

సి) అమ్మోనియం డి) మిథేన్

**40. కర్ర బొగ్గు ఎలా తయారు చేస్తారు?**

ఎ) గాలిలో కర్రను మండించడం

బి) గాలి లేకుండా కర్రను మండించడం

సి) శుద్ధమైన ఆక్సిజన్‌లో కర్రను మండించడం

డి) జడ వాయువుల మధ్య కర్ర మండించడం

**41. భారతదేశంలో అధిక శాతం విద్యుచ్ఛక్తికి ఆధారం?**

ఎ) గాలి బి) నీరు

సి) బొగ్గుడి) సూర్యరశ్మి

**42. తేమ శాతం అధికంగా ఉండే బొగ్గు రకం?**

ఎ) ఆంథ్రసైట్ బి) బిట్యుమినస్

సి) లిగ్నైట్ డి) అన్నీ సమానమే

**43. కిందివాటిలో భవిష్యత్ ఇంధనం?**

ఎ) ఇథనాల్ బి) ఇథిలీన్

సి) ఎసిటిలీన్ డి) ఈథేన్

**44. ఇథనాల్ ఏ పరిశ్రమలో సహ ఉత్పన్నంగా వస్తుంది?**

ఎ) చక్కెర బి) ఎరువుల

సి) తోళ్ల డి) రసాయనిక

**45. కిందివాటిలో క్యాన్సర్ కలిగించే గుణముంది?**

ఎ) ఆల్కేన్‌లు

బి) ఆల్కీన్‌లు

సి) ఎరోమాటిక్ సమ్మేళనాలు

డి) ఆల్కైల్ హాలైడ్‌లు

**46. పెట్రోలియం నుంచి వివిధ ఉత్పత్తులు వేరు చేసే ప్రక్రియ?**

ఎ) కిణ్వణం  బి) స్వేదనం

సి) నిర్వాత స్వేదనం

డి) అంశిక స్వేదనం

**47. ఇటీవల 'యాంటీ నాకింగ్' కారకంగా టెట్రా ఇథైల్ లెడ్ (TEL)ను వాడకపోవడానికి కారణం?**

ఎ) దానిలోని లెడ్ వాయు కాలుష్యం కలుగ జేస్తుంది

బి) పెట్రోల్‌తో చర్యపొందుతుంది

సి) సరిగా పని చేయదు

డి) ఖరీదెక్కువ

**48. కిందివాటిలో శిలాజ ఇంధనం కానిదేది?**

ఎ) బొగ్గు బి) పెట్రోల్

సి) సహజ వాయువు

డి) కలప

**49. అతి తక్కువ కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేసే ఇంధనం?**

ఎ) సీఎన్‌జీ  బి) పెట్రోల్

సి) బొగ్గు డి) కిరోసిన్

**సమాధానాలు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | సి | 2 | సి | 3 | ఎ | 4 | ఎ | 5 | బి |
| 6 | సి | 7 | బి | 8 | ఎ | 9 | ఎ | 10 | బి |
| 11 | ఎ | 12 | డి | 13 | ఎ | 14 | డి | 15 | బి |
| 16 | ఎ | 17 | ఎ | 18 | ఎ | 19 | బి | 20 | ఎ |
| 21 | డి | 22 | ఎ | 23 | ఎ | 24 | డి | 25 | బి |
| 26 | ఎ | 27 | బి | 28 | సి | 29 | సి | 30 | సి |
| 31 | ఎ | 32 | సి | 33 | డి | 34 | బి | 35 | బి |
| 36 | సి | 37 | బి | 38 | ఎ | 39 | ఎ | 40 | బి |
| 41 | సి | 42 | సి | 43 | ఎ | 44 | ఎ | 45 | సి |
| 46 | డి | 47 | ఎ | 48 | డి | 49 | ఎ | | |